విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం..

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



విశాలాంధ్ర - చింతలపూడి: వైసీపీ పాలనలో ఏ ఒక్కరూ ఆనందంగా లేరని వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చింతలపూడి పట్టణంలో రా కదిలి రా బ హిరంగ అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ను భరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు.వైసీపీ నేతలు రూ.లక్షల కోట్లు దోపిడీ చేశారని రాష్ట్రంలో రూ. 12 లక్షల కోట్ల అప్పులు చేశారని జగన్ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నింపే శక్తి టీడీపీకి ఉందని జగన్ అర్జునుడు కాదని అక్రమార్జునుడని డబ్బులు ఇవ్వలేదని, దెబ్బల మీద దెబ్బలు ఇచ్చారని అన్నారు. మద్యం దోపిడీతో జగన్ జలగ జనం రక్తం పీల్చేస్తోందని విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని రూ.64 వేల కోట్లమేర విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజల సంపద ఆవిరైందని అప్పులపాలయ్యే పరిస్థితి అన్ని దేశ రాజకీయాల్లో ఇంత అక్రమార్జునుడిని చూడలేదని కలియుగంలో జగన్ బకాసురుడు మొత్తం మింగేస్తున్నారని అన్నారు.జగన్ మళ్లీ జైలుకు వెళితే అప్పులు ప్రజలే కట్టాల్సి వస్తుందని,పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తి చేశామని,పట్టిసీమ ప్రాజెక్టు పనులు ఏడాదిలో పూర్తి చేశామని,పట్టిసీమ ద్వారా 120 టీఎంసీలు కృష్ణా డెల్టాకు ఇచ్చినట్లు తెలిపారు. పోలవరం ద్వారా నదులు అనుసంధానించి ప్రతి ఎకరాకు నీళ్లిస్తామని టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని చింతలపూడి ప్రాజెక్టు పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తామని అన్నారు.ఆక్వా, పామాయిల్ రైతులను ఆదుకుంటాం ఆక్వా, పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలు ఇస్తామని అన్నారు.ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను గోదావరిలో ముంచేస్తారని యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలనేది నా ఆకాంక్ష ని ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. నిరుద్యోగులకు భృతి అందజేసి ఆదుకుంటామని, యువతను ప్రపంచంతో అనుసంధానం చేసే బాధ్యత తీసుకుంటామని రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను ప్రపంచానికి పరిచయం చేశామని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందిస్తామని, వచ్చే ఎన్నికల్లో జగన్ జలగను బటన్ నొక్కి ఇంటికి పంపాలని, బీసీల కోసం ప్రత్యేకంగా సబ్ ప్లాన్ తీసుకువస్తామని, బీసీల కోసం రక్షణ చట్టం తీసుకువస్తామని, బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది అనిఅన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు అందించే బాధ్యత తీసుకుంటామని, పులివెందుల పంచాయితీ రాష్ట్ర మంతటికీ వచ్చే పరిస్థితి అన్నితండ్రిని అడ్డుపెట్టుకుని జగన్ రూ.లక్ష కోట్లు దోపిడీ చేశారని అన్నారు. రోడ్లన్నీ గుంతలే గుంతలని అమరావతి రాజధానిని జగన్ నాశనం చేశాడని పరిశ్రమలను తరిమి తరిమి కొట్టారని అన్నారు. తెలుగు జాతి బాగుండాలనేది నా ఆశయం, నా చివరి రక్తం బొట్టు వరకు ప్రజల కోసమే పనిచేస్తానాని అన్నారు. ఏలూరు పార్లమెంటు అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రివర్యులు పీతల సుజాత, మాజీ మంత్రివర్యులు జవహర్, పత్తిపాటి పుల్లారావు, సొంగ రోషన్ కుమారు బొమ్మాజీ, అనిల్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గోవిందరావు, జనసేన ఉమ్మడి నియోజకవర్గం కన్వీనర్ రెడ్డిఅప్పలనాయుడు, ఆకుమర్తి రామారావు, గోరుముచ్చు గోపాల యాదవ్, చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మధుబాబు, మాటూరి వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు

విశాలాంధ్ర - కామవరపుకోట : అభ్యుదయ వారి ప్రజా వైద్యుడు, ప్రజా కళాకారుడు, అభ్యుదయవాది, ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు డాక్టర్ గరికపాటి రాజారావు 109వ జయంతి సందర్భంగా ఏలూరు జిల్లా ప్రజానాట్యమండలి సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బి కనకారావు, ప్రజానాట్యమండలి కళాభిమానులు సాయిన రాఘవమ్మ, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాయన కనకరాజు, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు, సీనియర్ బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎల్ ఆర్ కృష్ణ బాబు, తదితరులు ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్ గరికిపాటి రాజారావుకి ఘన నివాళులర్పించారు.

నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర -నూజివీడు టౌన్: నూజివీడు పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా రొద్ద వెంకటరామిరెడ్డి సోమవారం బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్తు కార్మికులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు గత ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు బర్రె రాము రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సురేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్‌లో సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న కార్మికులు తీవ్రమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అన్ని జిల్లాల్లోనూ వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుపతి, పవన్ కళ్యాణ్, జెస్సి పాల పాల్గొన్నారు.

ప్రజా కళలను ప్రజల ముందుకు తీసుకువెళ్లిన డాక్టర్ గరికిపాటి

ఇరగవరం

విశాలాంధ్ర -ఇరగవరం : కళ కళ కోసం కాదని కళలు ప్రజా చైతన్యం కోసం అని గాఢంగా నమ్మిన డాక్టర్ రాజారావు ఆశయాల సాధన కోసం ప్రజా కళా కారులం దరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తూర్పు విప్పరు గ్రామ శాఖ నాయకులు గిద్ద సూర్యనారాయణ, అడ్డాల సత్యనారాయణ అన్నారు. సోమవారం డాక్టర్ రాజారావు జయంతి కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో జరిపారు. ఈ కార్యక్రమంలో నామన వెంకటేశ్వరరావు ,శిరగంసత్యం, కుడుపూడి వెంకటరెడ్డి, అంబటి కృష్ణారావు, గుడిమెట్ల కోటేశ్వరరావు, బందెల నాగేశ్వరరావు, కోటిపల్లి భాస్కరరావు, జొన్నలగడ్డనరసింహారావు పాల్గొన్నారు.

పంటలు నమోదుకు 10వ తేదీ తుదిగడువు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలంలో రబీ పంట 2023-24 సీజన్ కి సంబంధించి ఇప్పటివరకు 11,694 ఎకరాలు గాను10, 823.68 ఎకరాలకు 6017 మంది రైతులు పేరు మీద పంటల నమోదు చేయించుకోవడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యర్రం శెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ సోమవారం తెలిపారు. ప్రతి ఒక్క రైతు కూడా ఫిబ్రవరి 10వ తేదీ లోపు రైతులు రైతు భరోసా కేంద్రాలు వద్ద సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. రైతులు ఈ కెవైసీ చేయించుకోవాలి, దీనివలన ప్రభుత్వం మద్దతు ధరకే అమ్ముకోవడానికి, ప్రభుత్వ పథకాలు అందుతాయని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించాలని కోరారు.

జగన్ ప్రభుత్వం వైపే మహిళలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి జగన్ అన్న పాలనలో ఉన్నందుకు ప్రతి మగువ గర్విస్తోందని వైఎస్ఆర్సిపి పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం వైయస్సార్ ఆసరా 4వ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏపీఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలోని ఏఎంసీ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించిన డ్వాక్రా మహిళల సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులతో జగనన్న ప్రభుత్వం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది అని, జగన్ మేనమామ నాటిన విద్యా కుసుమాలు అతికొద్ది సంవత్సరాలలో ఐపీఎస్,ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ వంటి అత్యున్నత స్థానాలలో నిలిచి తల్లులకు గర్వ కారణంగా నిలవబోతున్నారని రాజ్యలక్ష్మి అన్నారు. ఆడపిల్లగా పుడితే ఆంధ్రాలో పుట్టాలి, చదివితే ప్రభుత్వ పాఠశాలలలోనే చదవాలి అని విధంగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రజలు అనుకునే స్థాయికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలన వెళ్ళింది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆసరా నాలుగో విడత మండల వ్యాప్తంగా లబ్ధిదారులైన 15,015 మందికి13 కోట్ల 53 లక్షల రూపాయలను పంపిణీ చేశారు. జగనన్న పాలనలో 124 సార్లు బటన్ నొక్కి లక్షల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందజేశారనీ, మనం ఒక్కసారి ఎన్నికలలో బటన్ నొక్కి రుణం తీర్చుకుందామని సభలో పాల్గొన్న వారి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మహిళ అందరితో కలిసి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ళా భాస్కరరావు, స్టేట్ ఫుడ్ కమిషన్ నెంబర్ గంజి మాలాదేవి, జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజి మాల రామారావు, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు తోట కృపామణి, ఏఎంసీ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అబ్జర్వర్ విజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు పిఎసిఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, సీసీలు కృష్ణ, జ్యోతి,సైదారావు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర ద్వారకాతిరుమల: ప్రజా కంటక పాలన సాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గొల్లగూడెంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ శాఖా కార్యదర్శి నీలపాళ్ళ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ నిరంకుశ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ ఎన్నికల సందర్భంగా తాను అధికారంలోకి రాగానే పేదల ఖాతాలలో రూ.15 వేల నగదు వేస్తానని నమ్మబలికి బడుగు జీవులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని నిరుద్యోగులను నట్టేట ముంచాడని ఆరోపించారు. ప్రజల మధ్య కుల మత విద్వేషాలు రగిల్చి లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ అధికారం చేపట్టిన తర్వాత శాంతిభద్రతలు కరువయ్యాయని, మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం గొల్లగూడెం గ్రామ శాఖ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గ్రామ శాఖ కార్యదర్శిగా నీలపాళ్ళ సత్య నారాయణ, సహాయ కార్యదర్శిగా బేతాళ రామకృష్ణ, సభ్యులుగా గుదే ప్రసాద్, చింతలపూడి రాజు, చింతలపూడి గంగయ్య, వాడపల్లి రాజు, భీమవరపు రాజు, యాగల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు, ఏఐటీయుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ దాంగే పాల్గొన్నారు.

మద్యపానం నిషేధం చేపట్టాలి

- జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరక శ్యామల

విశాలాంధ్ర - వేలేరుపాడు : రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యాన్ని వెంటనే నిషేధించాలని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరక శ్యామల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళ సమాఖ్య స్థానిక నాయకులతో సోమవారం ర్యాలీ నిర్వహించి వేలేరుపాడు ప్రధాన కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తామని నమ్మపలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన తరువాత మద్యపాన నిషేధం మాటనే మరిచారని దుయ్యబట్టారు. మద్యానికి బానిసై అనేక కుటుంబాలు ఆర్థికంగా ఎంతో చితికిపోయాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కరటం సీతామాలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు పిట్టా సాయమ్మ, మడకం సునీత, సరియం విమల, మడకం దేశమ్మ, కారం రాజమ్మ, బంధం జ్యోతి, బంధం గంగాదేవి తదితరులు ,పాల్గొన్నారు.

ఘనంగా మాగంటి బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కలిదిండి: ఏలూరు పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) జన్మదిన వేడుకలు టిడిపి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని కాళ్ల పాలెం అడ్డ రోడ్డు వద్ద మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకల. జోగి రాజు ఆధ్వర్యంలో కేకు కటింగ్ చేసి మాగంటి బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జోగిరాజు మాట్లాడుతూ మాగంటి. వెంకటేశ్వరరావు (బాబు) నిండు నూరేళ్లు జీవించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి కైకలూరు నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు చింతలపూడిలో నిర్వహిస్తున్న జరిగే రా కదిలి రా సభకు 100 కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని. శ్రీనివాస్ చౌదరి, తెలుగుదేశం పార్టీ కలిదిండి మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి. సీతారామాంజనేయులు, వెంకటాపురం సర్పంచ్ గూడవల్లి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు ఇద్దరు విద్యార్థులకు అర్హత

విశాలాంధ్ర - లింగపాలెం : జాతీయ స్థాయి మెరిట్‌మీన్స్ స్కాలర్ షిప్‌ల కోసం నిర్వహించిన అర్హత పోటీలలో రంగాపురం ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కె.వంశిక, డి.జయచంద్ర ఎంపికయ్యారు. లింగపాలెం మండలంలో వీరిద్దరు విద్యార్థులు అర్హత సాధించారు. వీరిరువురు విద్యార్థులు ఇంటర్ చదివే వరకు ప్రతీ ఏడాది రూ. 12 వేలు చొప్పున ఉపకార వేతనాన్ని ప్రభుత్వం ద్వారా పొందుతారు. మెరిట స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను, వీరికి కోచింగ్ ఇచ్చిన సైన్స్ టీచర్ పి.వి.ఎస్.ఎస్.సత్యనారాయణను పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం, ఇతర ఉపాధ్యాయులు కలిసి సన్మానించారు.

తహాశీల్దారగా ప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండల తహాశీల్దార్‌గా పి.ఎన్.వి.ప్రసాద్ బాధ్యతలు తీసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈయనను కంకిపాడు మండలం నుంచి లింగపాలెం మండలానికి బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఈయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులను సమన్వయం చేస్తూ సక్రమంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈయన బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కార్యాలయపు డిప్యూటీ తహాశీల్దార్ సునీత, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు, మండల సర్వేయర్ జ్యోతి, గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సహాయకులు, కార్యాలయపు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పరిచయాలు చేసుకున్నారు.

కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ అలుపెరగని పోరాటం

విశాలాంధ్ర-టి నరసాపురం: కార్మికుల సంక్షేమం కోసం ఏఐటియుసి అలుపెరగని పోరాటం చేస్తుందని ఏఐటియుసి చింతలపూడిల ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు తెలిపారు. మక్కినవారి గూడెం ఏఐటియుసి కార్యాలయంలో ముఠా వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు. అనంతరం ఏఐటియుసి చింతలపూడి ఏరియా ఉపాధ్యక్షులు కొండముచ్చు శ్రీనివాసరావు అధ్యక్షతన ముఠా వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మల్లెల సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా బైగాని ఏకాంబరం ,కార్యదర్శి కొప్పుల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గణపవరం తహాశీల్దార్‌గా రాంబాబు

విశాలాంధ్ర - గణపవరం : గణపవరం తహసీల్దార్ వై.రాంబాబు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మమ్మిడివరం నుండి గణపవరం కు ఎన్నికల బదిలీల్లో భాగంగా వచ్చారు. ఆయనకు గణపవరం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

గంజాయి స్మగ్లింగ్‌లో ముందు వరుసులో ఏపీ నిలవడం సిగ్గుచేటు

విశాలాంధ్ర -తణుకు : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్ర ప్రదేశ్ నేడు వైకాపా పాలనలో గంజాయి స్మగ్లింగ్‌లో ముందు వరుసులో నిలవడం సిగ్గుచేటని తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం ఆయన నివాసం వద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యథో రాజా...తథా ప్రజా అంటారంటే దాని నిదర్శనం ఆర్థిక ఉగ్రవాది జగన్ పాలకుడు అవడంతో రాష్ట్రంలో వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని విమర్శించారు. తెలుగుదేశం హయాంలో రాష్ట్రానికి కంపెనీలు తీసుకొస్తే.. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు, అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బట్టవిల్లి నాగరాజు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాతపూడి మారుతీరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి జక్కంశెట్టి వెంకటేష్, పట్టణ 6వ వార్డు అధ్యక్షులు సిర్రా సుధాకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురసాహెబ్ పాల్గొన్నారు.

టీడీపీ సభకు తరలిన పార్టీ నాయకులు

విశాలాంధ్ర - లింగపాలెం : చింతలపూడిలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన రా.. కదలిరా సభకు లింగపాలెం మండలం నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. గ్రామాల నుంచి మోటారు సైకిళ్ళ ర్యాలీ, కార్లు, ఆటోలలో భారీగా వెళ్ళారు. ఈ సభకు చంద్రబాబు రావటంతో నాయకులు ప్రతిష్ఠాత్మకంగా సభను విజయవంతం చేసే చర్యలు తీసుకున్నారు. మండలంలో ఉన్న అగ్ర నాయకులు పెదబాబు, మల్లికార్జునరావు, చలపతి, రాము, పిల్లల శ్రీను, ధర్మాజీగూడెం నాయకులు పాతూరి శ్రీను(స్వామి), మోరంపూడి ప్రసాద్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆడపిల్లల రక్షణలో సమాజ పాత్ర కీలకం

అంగన్వాడి సూపర్వైజర్ దేవి

విశాలాంధ్ర - గణపవరం: ఆడపిల్లల రక్షణలో సమాజ పాత్ర కీల కంగా అని ఆడపిల్లల చదువు దేశ ప్రగతిని సాధి స్తుందని బాల్య వివాహాలు చేయరాదని చట్టరిత్యా నేరమని చేసిన వారికి జైలు శిక్ష తప్పదని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి సూపర్వైజర్ దేవి అన్నారు. సోమవారం గణపవరం గ్రామ ఒకటి, నాలుగు సచివాలయాల్లో భేటీ బచావో, భేటీ పడావో అనే కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మూరా అలంకారం అధ్యక్షత వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. గణపవరం ఒకటి మహిళా రక్షణ కార్యదర్శి టి.రోజా రాణి, నాలుగు మహిళా రక్షణ కార్యదర్శి పిఎల్ నరసమ్మ, అంగనవాడి టీచర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం-స్పందనలో అందిన అర్జీలు 223

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు: జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, డి ఆర్ ఓ డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఆర్డివో ఎన్ ఎస్ కె ఖజావలి, డిఆర్ డిఎ పిడి ఆర్.విజయరాజు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భాను శ్రీ, కూడా అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 223 అర్జీలు అందా యన్నారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారం పై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా ఉండాలన్నారు. నిర్దీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను అత్యంత బాధ్యతతో పరిశీలించాలి : కలెక్టరు పి.ప్రశాంతి

విశాలాంధ్ర -భీమవరం : స్పందన" ద్వారా వచ్చే అర్జీలను అత్యంత బాధ్యతతో పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్, డియస్పి బి.శ్రీనాథ్ లతో కలసి జిల్లా కలెక్టరు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపుగా తప్పక పరిష్కారం చూపాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుల అర్జీలను పరిష్కరించాలని ఆమె అన్నారు. స్పందన ఫిర్యాదులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన అధికారులను గుర్తించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

గరికపాటి రాజారావు ధన్యజీవి

ఏపీ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్

విశాలాంధ్ర -భీమవరం: కళ కళ కోసం కాదని కళ ప్రజల కోసం అని నమ్మిన గరికపాటి రాజారావు స్వాతంత్రములోనే కళారూపాలు ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయడంలో ప్రముఖ పాత్ర వహించాని ఆయన జీవితం ఎంతో ధన్యమైనదని ఎ.పి.ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం. సీతారాం ప్రసాద్ అన్నారు. సోమవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గరికపాటి జయంతి సభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్యుడిగా ప్రజా కళాకారుడుగా ప్రజల కోసం తాను ఎన్నుకున్న దారిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. మా భూమి కోలాటం చెక్కభజన బుర్రకథ పగటి వేషాలు హరికథలు జానపద కళారూపాలతో ఎక్కడికక్కడ ప్రజా ఇతి వృత్తాలను కళారూపాలుగా మలుచుకొని వర్గ రహిత చైతన్యానికి పునాది వేసినటువంటి వ్యక్తి గరికపాటి రాజారావని ఆయన కొనియాడారు. ప్రజా వైద్యుడిగా ప్రజల పట్ల ఆయన చేసిన అంకిత సేవలు ఎంతో ఆదర్శనీయమన్నారు. తొలుత ప్రజానాట్య మండలి కళాకారుడు తిరుమాని కామేశ్వరరావు విప్లవ గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు తిరుమాని కామేశ్వరరావు, నాగిడి శాంత మూర్తి, న్యాయవాది ఎం. శ్రీనివాసరావు, కాటి వెంకటరత్నం పాల్గొన్నారు.

In the court of the V Addl Junior Civil Judge at Vijayawada
O.S.No:1430/2023
Between:-
Dhanekula Srinivas - Plaintiff
And
Pallapothu Akhila - Defendent
To
Pallapothu Akhila, W/o. Late Tirumala Rao,
Tirumala Chicken & Fish centre,
D.No:- 19/34, Hanuman Junction Road,
Opp. Telephone Exchange,
Nuzveedu - 521-201
పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నారు. సదరు ప్రతివాది ది. 12.02.2024 తేదీన ఉదయం గం॥10.30. ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని మీ తరుపు అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నయెడల తెలియవరచు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : 12-02-2024.
K.B.Sundhar, K.Dilip,
Advocates, Vijayawada.

In the court of the V Addl Junior Civil Judge at Vijayawada
I.A.No: 384/2023 in O.S.No:1430/2023
Between:-
Dhanekula Srinivas - Plaintiff
And
Pallapothu Akhila - Defendent
To
Pallapothu Akhila, W/o. Late Tirumala Rao,
Tirumala Chicken & Fish centre,
D.No:- 19/34, Hanuman Junction Road,
Opp. Telephone Exchange,
Nuzveedu - 521-201
పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నారు. సదరు ప్రతివాది ది. 12.02.2024 తేదీన ఉదయం గం॥10.30. ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని మీ తరుపు అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నయెడల తెలియవరచు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : 12-02-2024.
K.B.Sundhar, K.Dilip,
Advocates, Vijayawada.

ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాడేపల్లిగూడెం ప్రయాణీకులందరికీ ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం ప్రయాణావసరాలు తీర్చడమే కాకుండా ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రతి పదిహేను రోజులకు అందిస్తోందని డిపో మేనేజర్ ఏలూరి సత్యనారాయణ మూర్తి అన్నారు.జంగారెడ్డిగూడెం, ఆచంట, గణపవరం- భీమవరం రూట్లలో జనవరి నెల 16 వ తేదీ నుండి 31 తేదీ వరకు ప్రయాణం చేసిన వారి టికెట్లు సోమవారం తాడేపల్లిగూడెం బస్ స్టేషన్ లో ప్రయాణీకుల సమక్షంలో, లక్కీ డీప్ నిర్వహించారు.. ఈ లక్కీ డీప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ వై.ఎస్.ఎన్. మూర్తి పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో ప్రయాణికులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.ఈ లక్కీ డీప్ విజేతలకు తాడేపల్లిగూడెం జీవి మాల్ షాప్ అండ్ సెలబ్రేట్ ఆర్థిక సౌజన్యంతో బహుమతులను అందజేసా రు , లక్కీడిప్ లో విజేతలు జంగారెడ్డిగూడెం రూట్ ప్రథమ బహుమతి విజేత ఎస్ సోమేశ్వరరావు , ద్వితీయ బహుమతి, వై.విశాలాక్షి ఆచంట రూట్ ప్రథమ బహుమతి ఎం వి సుబ్రహ్మణ్యం ద్వితీయ బహుమతి విజేత కె బద్రి గణపవరం భీమవరం రూట్ ప్రథమ బహుమతి విజేత కె.యువన్, ద్వితీయ బహుమతి, కే. శివ,లకు అందజేశారు.

పేద రిమాండ్ ఖైదీలకు న్యాయ సేవలు

జడ్జి కె.వి రామకృష్ణయ్య

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : చిన్న కేసులలో రిమాండ్ ఖైదీగా ఉండి లాయర్లను పెట్టుకోలేని పేద ఖైదీలకు న్యాయ సహాయం అందించటం లక్ష్యంగా సబ్ జైల్ సందర్శించినట్లు కృష్ణాజిల్లా న్యాయ సేవల అధికారి సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సబ్ జైల్ పరిశీలన భాగంగా నూజివీడు సబ్ జైల్ ఆయన సందర్శించారు. సబ్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న పేద ఖైదీల, జువై నల్ ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద ఖైదీలు ఎవరైనా ఉంటే వెంటనే వివరాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పంపించాలని స్థానిక న్యాయధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె హరిబాబు, లీగల్ హెడ్ సిహెచ్ తేజ చందు, సబ్ జైల్ సూపరిండెంట్ గంగినేని ప్రసాద్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పాలడుగుకు ఘన నివాళులు

విశాలాంధ్ర -నూజివీడు టౌన్ : దివంగత మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలడుగు వెంకట్రావు 9వ వర్ధంతి పురస్కరించుకుని సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి బీడీ రవికుమార్ పాలడుగు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరిమి సాగర్ కుమార్, ప్రధాన కార్యదర్శులు పాలడుగు నాగ భరత్, శివ శంకర్రావు, నాయకులు కొండపావులూరి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు డి శ్రీనివాసరావు, సూర్యదేవర ప్రసాద్, యార్లగడ్డ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'లో ట్రై సైకిల్ అందజేత...

విశాలాంధ్ర ఏలూరు: జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో సోమవారం ఉంగుటూరు మండలం కొక్కరమూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన యడవల్లి ఏడుకొండలు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు తమకు ట్రై సైకిల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నానని దయచేసి ట్రై సైకిల్ ఇప్పించమని అర్జీ అందజేయగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వెంటనే స్పందించి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి పి.రాకాడ మహిని ఆదేశించగా వెంటనే ఆమె ట్రై సైకిల్ ను స్పందన కార్యక్రమానికి తెప్పించి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో యడవల్లి ఏడుకొండలుకు అందజేయడం జరిగింది. యడవల్లి ఏడుకొండలు మాట్లాడుతూ ఎన్నోఏళ్ళుగా ట్రై సైకిల్ లేక ప్రయాణించడానికి ఎన్నో వ్యయప్రయాసాలకు గురైనానని, జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా తమకు ట్రై సైకిల్ తక్షణమే అందించడం నాకు ఎంతో మేలు జరిగిందన్నారు.

మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ

విశాలాంధ్ర - ముదినేపల్లి : మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో పి మల్లేశ్వరిని ఎంపీపీ ఆధ్వర్యంలో జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ బదిలీపై వచ్చిన ఎంపీడీవో గంగాధరరావును ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులు ప్రజామన్ననలు పొందుతారన్నారు. ఈ సమావేశంలో ఈవో పీఆర్డి దూలం లక్ష్మీనారాయణ, ఏవో రమణబాబు, గ్రామ కార్యదర్శిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికష్టాలు వచ్చినా ప్రజాసేవలోనే..

విశాలాంధ్ర - చాగల్లు : కష్టాలు కన్నీళ్లు ఎదుర్కొంటున్న అభాగ్యులకు అండగా నిలబడి ప్రజాసేవలో మరింత ముందుకు వెళతానని ఎలాంటి ఒడిదుడుకుల్లో నైనా ప్రజలను ఆదుకునేలా మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ధనరాజు అన్నారు. ట్రస్ట్ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బ్రాహ్మణగూడెం గ్రామంలో ఇటీవల కుటుంబ యజమానిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి స్థానిక నాయకులు ద్వారా ఐదు వేల రూపాయలు మల్లిపూడి ధనరాజు అందజేశారు. అలాగే కుటుంబంలో ఉన్న ఇద్దరు చిన్నారులకు మరియు గ్రామంలోని మరో ఇద్దరికి ప్రతినెల డబ్బులు ఇవ్వడానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ధనరాజు మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలను ఆదుకుని వారి బాధలను అర్థం చేసుకొని తన సంపాదనలో కొంత సగం పైగా కేటాయించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎం. రాజేశ్వరరావు, సిర్రా వంశీ, రాపాక కేశవ్, బర్రె శేఖర్, సిర్రా రాజేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు త్వరలో తెర

విశాలాంధ్ర-వీరవాసరం: రాష్ట్రంలో అరాచక పాలనకు త్వరలోనే తెరపడనుందని ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని అన్నారు. మండలంలోని రాయకుదురులో 'జనంలోకి జనసేన' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టీడిపి జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కౌరు భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు ఇంటింటికీ వెళ్లి 'భవిష్యత్తుకు భరోసా' పథకాలపై అవగాహన కల్పించారు. జనసేన-తెదేపా కూటమిని గెలిపించాలని, రాష్ట్ర అభివృద్ధి ఈ రెండు పార్టీలతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను అవస్థల్లోకి నెట్టేశారన్నారు.

జీలుగుమిల్లి తహసీల్దార్‌గా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర , జీలుగుమిల్లి : ఏజెన్సీ మండలాలలో గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన ఉన్నదని నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్.వి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీలుగుమిల్లి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం నుంచి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మండల ప్రజలకు ఎటువంటి సమస్యలున్న నేరుగా తనను సంప్రదించాలని అన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలి

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు

విశాలాంధ్ర -పాలకోడేరు: వైసిపి ప్రభుత్వం హయాంలో మహిళలకు పెద్ద పేట వేయడం జరిగిందని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి మహిళలంతా అండగా నిలవాలని డిసిసిబి చైర్మన్, ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు కోరారు. పాలకోడేరులో వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని పీవీఎల్ నరసింహారాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఎంపీపీ భూపతి రాజు సత్య నారాయణ రాజు (చంటి రాజు) నేతృత్వంలో భారీ జన సమీకరణ చేశారు. ఏర్పాటు చేసిన సభలో పీవీఎల్ మాట్లాడారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస , నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఉండి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పిళ్ళాం గొల్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు మహిళలను మోసం చేసి పట్ల నిరంకుశంగా వ్యవహరించారన్నారు. వైసిపి ప్రభుత్వం మహిళలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిందన్నారు. టిడిపి జనసేన కల్లబొళ్ళు కబుర్లు, మతిలేని పార్టీలో గతిలేక చేరిన షర్మిల చెబుతున్నవేమి నమ్మొద్దు అన్నారు. రాబోయే ఎన్నికల్లో పివిఎల్ ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం నాలుగవ విడత ఆసరాకు సంబంధించి 12946 డ్వాక్రా సభ్యులకు రూ.13,24,67,284 మాన్యువల్ చెక్కును అందజేసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) జడ్పిటిసి పెద్ది శెట్టి లక్ష్మీ తులసి సుబ్రహ్మణ్యం, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూపతి రాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, ఉండి ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి రాజా నరేంద్ర కుమార్ (నరేంద్ర రాజు), ఎంపీటీసీలు లక్ష్మి తులసి, పాల జ్యోతి, నాగలక్ష్మి, శాంత కుమారి, సూర్య కళ, షేక్ పాప సాహెబ్, సర్పంచులు ఇంజేటి మరియమ్మ, జంగం సూరిబాబు, నాయకులు కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, దెందుకూరి వెంకటరాజు, పెనుమత్స శ్రీనివాస్ రాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణమరాజు, మహిళలు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం కింద నలుగురికి ఉద్యోగ పత్రాలు

విశాలాంధ్ర - కాకినాడ : సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్యతో కలిసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి నాలుగురు అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పిస్తూ కారుణ్య నియామక పత్రాలు అందించారు. ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వర్తిస్తూ వివిధ కారణాల వలన మరణించిన ఉద్యోగుల కుటుంబాల సాంఘిక భద్రత కల్పిస్తూ కారుణ్య నియామకం కింద ఇద్దరికి జూనియర్ సహాయకులుగాను, ఒకరికి వీఆర్వో, మరొకరికి ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగాలు కల్పించామని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి కె శ్రీరమణి, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శేఖర్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా గుంటూరు శేఖర్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. సిడిఎంఎలో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో శేఖర్ నియమితులయ్యారు. గతంలో ఆయన 2020-2021 మధ్య పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారు. విధుల్లో చేరిన ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ప్రత్తిపాడు తహసీల్దారుగా నరసింహారావు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు తాసిల్దారుగా ఎస్ నరసింహారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎన్టీఆర్ జిల్లా నందిగామ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి ప్రత్తిపాడు బదిలీపై వచ్చారు. ప్రత్తిపాడు తహసీల్దార్‌గా పనిచేసిన గోపాలకృష్ణ ఏలూరు జిల్లా చింతలపూడి బదిలీపై వెళ్ళారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ నరసింహారావుకి తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, రేషన్ డీలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు.

సీఎం మెప్పుకోసమే కొడాలి నాని, చంద్రబాబు పై వ్యక్తిగత విమర్శలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అందరిలో మాజీ మంత్రి కొడాలి నాని కేవలం సిఎమ్ జగన్ మోహన్ రెడ్డి మెప్పు కోసమే చంద్రబాబు నాయుడుని వ్యక్తిగతంగా అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని సీనియర్ తెలుగుదేశం నాయుకుడు నెక్కంటి బాల కృష్ణ ఆరోపించారు. కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో తన స్వగృహంలో నెక్కంటి మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంభంతో తనకు పూర్వం నుండి అనుభందం ఉందని అన్నారు. కొడాలి నాని పరిస్థితి ఎన్టీఆర్ కుటుంభంతో ఏ విధంగా వుండేదో తనకు పూర్తిగా తెలుసని నెక్కంటి వివరించారు. రెండు నెలలులో రాబోయే టీడీపీ ప్రభుత్వంలో కొడాలి నాని పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా వుంటుందని హెచ్చరించారు.

ఘనంగా పులిమేరు సంపత్ సాయిబాబా వార్షికోత్సవం

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని పులిమేరు శ్రీ సంపత్ సాయిబాబా సహిత అపర్ణాదేవి సత్యన్నారాయణ స్వామి వార్ల ఆలయ నాల్గవ వార్షికోత్సవ వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు బందారు నాగబాబు, శ్వేత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ అన్నసమారాధన నిర్వహించగా వైఎస్సార్ సీపీ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మల బాబులు భారీ అన్న సమారాధను ప్రారంభించారు. ఈ కార్యక్రమలలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, తుమ్మల అచ్యుతరామయ్య, సుందరెడ్డి రాజు, తుమ్మల బుల్లియ్య, నాని, గుర్రాజు, పరిసర గ్రామాలైన గోరింట, గుడివాడ, దివిలి, చంద్రమాంపల్లి, తిరుపతి, చదలాడ, సిరివాడ, ఉలిమేశ్వరం, పిఠాపురం మండలం విరవ, మల్లాం గ్రామాల నుంచి సుమారు ఐదు వేల మంది భక్తులు హాజరై సాయిబాబా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నాగబాబు, శ్వేత దంపతుల ఆధ్వర్యంలో బాబా గుడిలో ప్రత్యేక సంకీర్తనలు ఆలపించారు.

రాష్ట్ర సర్పంచుల రాష్ట్ర కార్యదర్శి హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: సర్పంచుల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు ను ఆదివారం రాత్రి నుండి ఆయన ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుమేరకు మంగళవారం నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడికి హాజరవుతారనే కారణంగా అయినను ముందస్తు అరెస్టు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

చింతలపూడి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పల ఎస్తేరు రాణి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: 2024 సాధారణ ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ముప్పల ఎస్తేరు రాణి తెలియచేశారు. ఆదివారం రాత్రి స్థానిక అన్నపూర్ణ హెరిటేజ్ హోటల్ లోని సమావేశ మందిరంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్తేరు రాణి మాట్లాడుతూ తన స్వగ్రామం రాజోలు నియోజకవర్గమని తెలిపారు. 1994 నుండి బహుజన సమాజ్ పార్టీ తరపున పాలకొల్లు, భీమవరం, ఉండి,అమలాపురం వంటి నియోజక వర్గాలలో పోటీ చేసినట్లు తెలిపారు. అనేక సమస్యలతో చింతలపూడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రహదారులు, మంచి నీరు, స్థానిక సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మండలంలోని పోలవరం నిర్వాసిత కాలనీల్లో ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే అంబేద్కర్ స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

జనసేనలోకి వలసలు

విశాలాంధ్ర- ఉంగుటూరు: జనసేన పార్టీకి ఆదరణ బాగుందని ఆ పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ పత్స మట్ల ధర్మరాజు అన్నారు. సోమ వారం చేబ్రోలు గ్రామానికి చెందిన కలగా చిన్నారావు, సంద్రాని సత్య నారాయణ, యర్ర శ్రీనివాసరావు, యర్ర శివరాం, మంతెన రమేష్ , మర్రి భాను, కొనగల తరుణ్ , కొమ్మిన ప్రవీణ్ , ఆకుల ప్రవీణ్, వారితో పాటు మరికొంతమంది నేతలు జనసేన పార్టీలో చేరారు.వారికి ధర్మరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఇంత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కు మద్దతుగా వీరంతా జనసేన పార్టీలో చేరారన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన జనసేన పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు.వైసీపీ కనీసం ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవటంతో యువత మొత్తం విసుగు చెందారు అని అన్నారు.సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సిద్ధాంతాలను, శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులుకు రూ.10 లక్షలు చెక్కు అందించిన ఎస్‌బిఐ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మార్కెట్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్‌లో ఖాతా కలిగి వ్యక్తిగత బీమా కలిగిన వజ్రపు సురేష్ మృతి చెందడంతో పరిహార సొమ్మును కుటుంబ యజమాని వజ్రపు నల్లమ్మకు 10 లక్షల రూపాయల చెక్కును ఏస్‌బిఐ రీజనల్ మేనేజర్ టాపోదాస్ దేహురి చేతుల మీదుగా అందచేశారు. ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారుడు సురేష్ బ్యాంక్‌లో అకౌంట్ ఓపెన్ చేసే సమయంలో 500 రూపాయలు వ్యక్తిగత బీమా చెల్లించడం జరిగిందని అన్నారు. అనంతరం సురేష్ మృతి చెందడంతో బీమా పరిహార చెక్కును యజమాని నల్లమ్మకు అందచేసినట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ అకౌంట్ ఓపెన్ చేసే సమయంలో వ్యక్తి బీమా చేయించుకోవాలని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అందించే బీమాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె శ్రీనివాస్, సుధా, కిరణ్ పాల్గొన్నారు.

ఉంగుటూరు ఎంపీడీవోగా డీఎల్ఎస్ శర్మ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు ఎంపీడీవో గా డి ఎల్ ఎస్ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు మండలం నుంచి సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా బదిలీపై ఉంగుటూరు వచ్చారు .ఇక్కడ ఎంపీడీవో ప్రేమాన్విత బదిలీపై కృష్ణాజిల్లా వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శర్మ మాట్లాడుతూ ఎన్నికల బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. అందరి సహకారంతో అంకితభావంతో పని చేస్తానన్నారు.

ఎమ్మెల్యే జిమ్మిక్కులు ఏడిదలో పని చేయవు

విశాలాంధ్ర - మండపేట : పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్న వేగుళ్ల జోగేశ్వరరావు తమ గ్రామానికి ఇసుమంతైనా ఉపయోగపడలేదని, ఎన్నికలు దగ్గర పడడంతో కాళ్ళా వేళ్ళా పడడం కోసం వేస్తున్న జిమ్మిక్కులు ఏడిదలో పనిచేయవని వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, వైసీపీ గ్రామ అధ్యక్షుడు పలివెల సుధాకర్, వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేతా వెంకటేశ్వరరావులు ఎద్దేవా చేశారు. ఏడిదలో సోమవారం సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏడిద గ్రామం నుంచి పెద్ద ఎత్తున యువత టీడీపీకి ఆకర్షణ చెందుతున్నారని, వైసీపీలో వుండే యువత తమ పార్టీలోకి వచ్చేశారని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. అదంతా ఉత్తి బూటకమేనని కొట్టి పారేశారు. తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తమ గ్రామస్తులంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఓ పక్క సంక్షేమ పథకాలు మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలతో ఏడిద గ్రామం ప్రగతి సాధించిందన్నారు. నూటికి 90 శాతం మందికి తమ ప్రభుత్వ పథకాల లబ్ది చేకూరిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నాయకత్వంలో తమ గ్రామం ఇంకా బలపడిందన్నారు. ఏ సమస్య వచ్చినా అండగా నేనున్నానంటూ తన వద్దకు వచ్చిన వారందరినీ సంతృప్తి పరచి పంపుతున్న తోట త్రిమూర్తులును గ్రామస్తులంతా అభిమానించి ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. మీ మొఖం పెట్టుకుని ఏనాడైనా గ్రామస్తుల కష్టాలు తీర్చారా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు మీ వెంట ఎవరొస్తానని అడిగారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని ఇంటికి సాగనంపుతారనే నైరాశ్యంతో ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. మొన్న మీ పార్టీలో చేరిన వారెవరూ తమ పార్టీ కాదని వారు ఖండించారు. రేపు ఎలాగో ఓడిపోతామన్న భయం ఎమ్మెల్యే వేగుళ్లకు పట్టుకుందన్నారు. అందుకనే తమ గ్రామం వచ్చి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని విమర్శించారు. అలోపాలోమని టీడీపీలో జాయిన్ అయ్యేవారు ఎవరూ లేరన్నారు. ఒకరిద్దరు మీ పార్టీ గడ్డి కరిస్తే దాన్ని 40 మంది 50 మంది చేరిపోయారని అసత్య ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. మీలో చిత్తశుద్ధి వుంటే మా గ్రామానికి మీరేం చేశారో చెప్పాలన్నారు. సమావేశంలో వార్డు సభ్యులు వాసిరెడ్డి అర్జున్, కొండేటి కాళీకృష్ణ కుమార్, బందారు కృష్ణ, మాజీ ఎంపీపీ ఉడతా ప్రభాకరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముగ్గళ్ల పార్థకృష్ణ, వైసీపీ సేవాదల్ కన్వీనర్ తేలు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

దేవరపల్లి తహసీల్దారుగా వైవీఎస్ ఆచారి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి: దేవరపల్లి తహ సీల్దారుగా వైవీఎస్ ఆచారి సోమ వారం బాధ్యతలు స్వీకరించారు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి నుండి బదిలీపై దేవరపల్లి వచ్చార దేవరపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన రామకృష్ణ కంకిపాడు తాసిల్దారుగా బదిలీ అయ్యారు. తహసీల్దార్ వైవిఎస్ ఆచారి మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో 67 పోలింగ్ స్టేషన్లో పరిశీలిస్తానని ఇదేవిధంగా ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు

తహసీల్దార్‌గా అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: మండలానికి నూతన తహసీల్దార్‌గా అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్ బాధ్యతల చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల బదిలీలలో బాగంగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన తహసీల్దార్ కృష్ణా రావు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దానిలో భాగంగా నూతన తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్ సోమవారం రెవెన్యూ కార్యాలయం బాధ్యతలు చేపట్టారు. దీనిలో భాగంగానే రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికి పచ్చని మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో డి టి మూర్తి, అర్ ఐ లక్ష్మి దేవి, సీనియర్ అసస్టెంట్, వి అర్ ఓ భులక్ష్మి మొదలగు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా వేదరాజు బాపిరాజు

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా చిత్తూరు జిల్లా నుండి వి.బాపిరాజు బదిలీపై చాగల్లు మండల అసిస్టెంట్ ఇంజనీర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాపిరాజును పలువురు అభినందించారు.

బాడీ బిల్డర్ అబ్బులీను అభినందించిన తహసీల్దార్

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల రాజమండ్రి గౌతమి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో మాస్టర్ల విభాగంలో తాతపూడి అబ్బులు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ మేరకు సోమవారం ఆలమూరు మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించ తహసీల్దార్ కె గోపాల కృష్ణ అబ్బులను అభినందించారు. ప్రతి రోజు వ్యాయామం చేయటం వలన దీర్ఘకాలిక రోగాలు నుండి విముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యంతో ఉంటూ విధులు నిర్వహణలో కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. డిటి జానకి రాఘవ, వీఆర్వో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు వ్యాఖ్యానించారు. సోమవారం చొప్పెల్ల పీహెచ్సీ పరిధిలోని గుమ్మిలేరులో కాకినాడ రంగరాయ వైద్య కళాశాల నుంచి వచ్చిన వైద్య నిపుణుల బృందం ఆధ్వర్యంలో గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డా సుమలత, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల సిబ్బంది డా సుజాత, డా శ్రీదేవి, డా శ్రావణి, డా సుశీల, చొప్పెల్ల పీహెచ్సీ వైద్యులు డా సువర్చల నాయుడు, డా మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్య శాస్త్రవేత్త శేఖర్ 10 రోజుల ఆంధ్ర పర్యటన

విశాలాంధ్ర - అమలాపురం : అంతర్జాతీయ యోగానిపుణులు, హిమాలయ యోగి ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త యష్ శేఖర్ ఆంధ్రరాష్ట్రంలో 10 రోజుల పర్యటనలో భాగంగా డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 13, 14, 15, తేదీలలో పర్యటించనున్నారని, స్థానిక ఆదిశేష నిలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధి విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిశేష నిలయంలో 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ధ్యానం, యోగ, ఆరోగ్యంపై ప్రసంగించనున్నారని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక మంది ప్రముఖులకు స్వస్థత చేకూర్చారని ఆయన వివరించారు. సమావేశంలో నడింపల్లి రామకృష్ణంరాజు, సుభద్ర, చింతా శంకరమూర్తి, గౌతమ మహర్షి అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు.

9న నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర ఏలూరు: ఆల్బేండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహారలోపం లేకుండా చూడొచ్చని జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సరం సందర్భంగా 9వ తేదీ మాత్రల పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఎన్ డిడి కార్యక్రమ పోస్టర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ 1-19 ఏళ్ల వయస్సు వారందరూ తప్పనిసరిగా ఆల్బేండజోల్ మాత్రలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 9వ తేదీన ఏకారణం చేతనైనా మాత్రలు తీసుకోకుండా మిగిలిన వారికి. ఫిబ్రవరి 16వ తేదీన మాత్రలు వేయిస్తారని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిఇఓ శ్యామ్ సుందర్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, హెల్త్ జిల్లా కో-ఆర్డినేటర్ డి. పాల్ సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి బహిరంగ సభకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-టి నరసాపురం: చింతలపూడిలో చంద్ర బాబు నిర్వహించే రా కదలి రా బహిరంగ సభకు టిడిపి శ్రేణులు సోమవారం భారీగా తరలి వెళ్ళారు.మండలం నలుమూలల నుండి వివిధ వాహనాల్లో కార్యకర్తలు టి నరసాపురం తరలి వచ్చారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని అన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వారు తెలిపారు.